క్లుప్తంగా

నాన్ సీబీఎస్ఈ పాఠశాలల్లోనూ ప్రవేశపెట్టాలి

కడప ఎడ్యుకేషన్ : నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ విధానాన్ని నాన్ సీబీఎస్ఈ పాఠశాలల్లోనూ ప్రవేశపెట్టాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు సివి.ప్రసాద్, చెంగల్‌రెడ్డి, ఈశ్వరచంద్ర, ఆలీఖాన్ డిమాండ్ చేశారు. విలేకరులతో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీబీఎస్ఈ విద్యార్థులకు ప్రవేశపెట్టిన నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ విధానంతో విద్యార్థులలో వృత్తి విద్యా నైపుణ్యాలు పెంపొందించే అవకాశముంటుందని తెలిపారు. ఈ విధానాన్ని పూర్తి స్థాయిలో పాఠ్య ప్రణాళికలో చేర్చాలని డిమాండ్ చేశారు. సదరు పైలెట్ ప్రాజెక్టును రాష్ట్ర సిలబస్ అమలయ్యే పాఠశాలలకు పరిచయం చేయాలని కోరారు.

శిల్పారామంలో సందడి



శిల్పారామంలో చిన్నారుల నృత్య ప్రదర్శన

కడప కల్చరల్ : రంజాన్ పండగ ముగిసిన సందర్భంగా కడప శిల్పారామానికి పెద్ద ఎత్తున నగర ప్రజలు రావడంతో సందడి నెలకొంది. ఆటవిడుపు కార్యక్రమంలో భాగంగా కడప నగరానికి చెందిన అఖిల్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు తమ నృత్యాలతో అదుర్స్ అనిపించారు. ఇటీవల విస్తృత ప్రచారంలో ఉన్న సినిమా పాటలు, జానపద గీతాలకు హుషారు గొలిపే నృత్యాలతో ఆకట్టుకున్నారు. సందర్శకులు అడుగడుగునా ప్రోత్సహిస్తూ కరతాళ ధ్వనులు చేశారు. శిల్పారామం ఏఓ శివప్రసాద్ రెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు పలు రుణాలు అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు సీనియర్ మేనేజర్ నరసింహారావు తెలిపారు. కడప నగరం హరిత హోటల్ బ్రాంచ్‌లో 130వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ బంగారు రుణాలు, ఇంటి రుణాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఖాతాదారులందరూ రాబోయే రోజుల్లో తమ వంతుగా సహాయ సహకారాలు అందించి బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ విజయ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

5 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోండి

కమలాపురం : కమలాపురం పంచాయతీ ప్రజలు 2024–25 మొదటి, రెండవ ఆర్థిక సంవత్సరానికి చెల్లించవలసిన ఇంటి పన్ను, ఖాళీ జాగా పన్నులు ఈ నెల 30వ తేదీలోగా ఏకమొత్తంలో చెల్లిస్తే 5 శాతం రాయితీ లభిస్తుందని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ రాముడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో నాలు గు సచివాలయాలతో పాటు నగర పంచాయతీ కార్యాలయంలో పన్నులు చెల్లించడానికి ప్రత్యే క కౌంటర్లు ఏర్పాటు చేశామని పట్టణ ప్రజలు 5 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు ప్రచారం

వల్లూరు : వల్లూరు పంచాయతీ పరిధిలోని గంగాయపల్లె, గణేష్‌పురం, ఏ ఓబాయపల్లె, కొప్పోలు గ్రామ పంచాయతీ పరిధిలోని బోరెడ్డిపల్లె గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు భళా



మంచి మార్కులు సాధించిన విద్యార్థులతో గాయత్రి జూనియర్ కళాశాల సిబ్బంది



ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులతో నారాయణ కళాశాల సిబ్బంది



విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

కడప ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో దీప్తి 463, మేఘన 461, మౌనిక 460, నరసింహ సాయి 460 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో నరసింహా 980, సుమలత 975, మార్కులను సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో జిలాన్ 417, మన్నన్ 415, సాయి జగదీశ్వర్‌రెడ్డి 414 మార్కులను సాధించగా ద్వితీయ సంవత్సరం బైపీసీలో వెంకట నరేష్ 980, ఎంఈఓలో రామరజిత 969 మార్కులను సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన వారిని జోనల్ ఇన్‌చార్జి పురుషోత్తమ్‌రెడ్డి, ప్రిన్సిపల్ జగదీష్ అభినందించారు.

సాయిరాం జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో సాయిరాం జూనియర్ కళాశాల విద్యార్థులు రాణించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో సంజన 981, సీనియర్ ఎంపీసీ విభాగంలో తనిష్కుమార్ 976 మార్కులను సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో రోహిణి 460, షేక్ రిజియా, గీతలు 459, జూనియర్ బైపీసీ విభాగంలో తనుశ్రీ 427, త్రిభువన్ 425, ఆదుర్ రెహమాన్ 440, శివ గణేష్ 420 మార్కులను సాధించారు. ఇందుకుగాను విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

సత్తా చాటిన నారాయణ విద్యార్థులు..

కడప ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్‌లో నారాయణ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు సుధీర్‌కుమార్‌రెడ్డి, షర్మిల, అంజలిలు 466, సృజన, మాధురి, వీరభువనేశ్వర్‌రెడ్డిలు 465, శ్రీలేఖ, ధనుష్, మోక్షిత, నిత్‌రెడ్డి, హరికిరణ్‌రెడ్డి, రిషిత, మహమ్మద్ హసన్, సాకేత్ రామిరెడ్డి, వెంకట నందని, చరితలు 464 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ గ్రూపులో పల్లవి, జోష్న, మహమ్మద్ అలీఖాన్‌లు 435, చరణ్ చౌదరి, చర్విత‌రాజ్‌లు 433 మార్కులను సాధించారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఎంపీసీ గ్రూపులో వైశాలి, లలిత, సునంద, ఉమ మహేశ్వరరెడ్డిలు 987 మార్కులను సాధించారు. అలాగే బైపీసీకి సంబంధించి మేఘన, రమ్యసాయిలు 986, అఫ్రిన్‌భాను 985 మార్కులను సాధించారు. ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల డిజీఎం రామోహన్‌రెడ్డి, కోర్ డీన్ చంద్ర కిషోర్‌రెడ్డి, ఏజీఎం చెన్నకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కేశవరెడ్డి, ప్రిన్సిపళ్లు మురళీమోహన్, వెంకటస్వామి, రాఘవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సౌజన్య, సుమన్ అభినందించి వారి తల్లితండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్య జూనియర్ కళాశాలలో..

కడపలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ చదువుతున్న ఉమర్ ఫరూక్, రేణుకలు 464, మహమ్మద్, వెంకట సాయికృష్ణలు 463, శ్రావన్ శ్రీనివాసకుమార్, సఫియాలు 462 మార్కులు సాధించగా బైపీసీ విభాగంలో హృతిక 435, వసుంధర 434, సునంత, ఫరీకా ముసురర్ 430, అనిక అంబీర్ 429 మార్కులను సాధించారు. ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో దీప్తి అపర్ణ 983, దీపిక 980, జైశ్రీ, సుజితలు 976, స్పందన 973 మార్కులను సాధించగా బైపీసీ విభాగంలో గీతికారెడ్డి 983, తన్మై 979, హర్షితశరన్ 978, శ్రీలక్ష్మి 977, తేజస్వి బ్లస్సీ 970 మార్కులను సాధించారు. ఇందుకు గానూ ఏజీఎం ప్రసాద్, ప్రిన్సిపల్స్ నాగరాజు, విజయభాస్కర్‌రెడ్డి, ప్రవీణ్, ఏఓలు మనోజ్‌కుమార్, మల్లికార్జునస్వామి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సేవలు అమూల్యం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జగదీశ్వరుడు

ప్రొద్దుటూరు: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు పూర్వ విద్యార్థులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వరుడు కొనియాడారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం కళాశాల పూర్వ విద్యార్థి, కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, ప్రణీత్ గ్రూప్ సీఎండీ ప్రణీత్ నరేంద్ర ఆర్థిక సహాయంతో మెరిట్ స్కాలర్‌షిప్ ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తాను ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు కళాశాలలో మౌలిక వసతుల కొరత ఉండేదని, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేయించి కళాశాలను అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రణీత్ నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం డిప్లమాలో మొదటి, రెండవ సంవత్సరాల్లో ప్రతిభ చూపిన 60 మంది విద్యార్థులకు రూ.5 లక్షలు విలువైన మెరిట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణీత్ నరేంద్రను ఘనంగా సత్కరించారు.

పోటీ పరీక్షల్లో రాణించేందుకు కృషి చేయాలి

డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ ఈసీ సురేంద్రనాథరెడ్డి



విద్యార్థులను అభినందిస్తున్న రిజిస్ట్రార్ ఈసీ సురేంద్రనాథరెడ్డి, ఏజీఎం రమణయ్య

కడప ఎడ్యుకేషన్ : పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఈసీ సురేంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. కడప శ్రీచైతన్య స్కూల్‌లో నిర్వహించిన ఐఎస్‌టిఎస్ఓ లెవెల్–2 పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను శుక్రవారం ఆయన అభినందించి బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ శ్రీచైతన్య స్కూల్ కడప జోన్ నుంచి అత్యధికంగా ఆరుగురు విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్‌లుగా ల్యాప్‌టాప్‌ను సాధించడం అభినందనీయమన్నారు. అలాగే మరో 13 మంది విద్యార్థులు ట్యాబ్‌లు,, 38 మంది స్మార్ట్ వాచ్‌లు, మరో 2608 మంది విద్యార్థులు మోడల్స్‌ను సాధించడం గొప్ప విషయం అన్నారు. ఏజీఎం రమణయ్య మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో ఆలిండియా టాపర్స్‌గా విద్యార్థులను తీర్చిదిద్దడంలో శ్రీచైతన్య విద్యా సంస్థలు ఎప్పుడు ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అకడిమిక్ కో ఆర్డినేటర్స్, డీన్స్, ఇన్‌చార్జులు పాల్గొన్నారు.


తరుణోపాయం పుస్తకావిష్కరణ



పుల్లయ్యను సత్కరిస్తున్న నిర్వాహకులు

కడప కల్చరల్ : కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో శుక్రవారం మోతుకూరు పుల్లయ్య రచించిన తరుణోపాయం పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ పుల్లయ్య తన గ్రంథంలో తల్లిదండ్రుల గొప్పదనం, గురువుల ప్రాధాన్యం, ఉత్తమ జీవితానికి కావలసిన విధి విధానాలు ఉన్నతంగా వివరించారన్నారు. కేవీ రమణారెడ్డి మాట్లాడుతూ తరుణోపాయం లాంటి ఉత్తమ గ్రంథాలు ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో ఉపయోగకరమన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ పుల్లయ్య తన గ్రంథంలో సుదీర్ఘమైన వేదాంత విషయాలు చర్చించారని, సందర్భానుసారంగా సంస్కృత శ్లోకాలు, వేమన పద్యాలను పొందుపరిచారన్నారు. అనంతరం రచయిత మోతుకూరు పుల్లయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దంశెట్టి ఓబయ్య, డాక్టర్ పాలెం వేణుగోపాల్, మండల మురళి, టి.గంగయ్య, బాల ఓబులయ్య, జ్యోతి జార్జి, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం



కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ వెంకటేసులు

అట్లూరు: ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మైదుకూరు డీఎస్పీ వెంకటేసులు కోరారు.

అట్లూరు మండల పరిదిలోని కేంద్ర సాయుధ బలగాలతో సమస్యాత్మకమైన గ్రామాలైన కమలకూరు, మణ్యంవారిపల్లి, కామసముద్రం, వేమలూరు, అట్లూరు, అట్లూరు క్రాస్‌రోడ్డు, రెడ్డిపల్లి, కొండూరు, ఎస్ వెంకటాపురం కాలనీలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల లక్ష్యమని, ఎవరైనా విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ రవికుమార్, బద్వేలు రూరల్ సీఐ. విక్రమసింహ, స్థానిక ఎస్ఐ కె.సి.రాజు పోలీసులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా లేని ఈ ఉద్యోగాలు మాకొద్దు

- కడప నియోజకవర్గంలో వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు
- చంద్రబాబు రూ.10 వేలు ఇస్తామంటే నమ్మేవారు లేరని వ్యాఖ్య



కార్పొరేషన్ కార్యాలయం వద్ద రాజీనామా పత్రాలను చూపుతున్న వాలంటీర్లు

కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అండగా లేని ఉద్యోగాలు తమకు అవసరం లేదని వాలంటీర్లు తేల్చి చెప్పారు. కడప నగర పరిధిలోని అన్ని డివిజన్లకు సంబంధించిన వాలంటీర్లు శుక్రవారం సాయంత్రం మూకుమ్మడి రాజీనామాలను నగరపాలక సంస్థ అధికారులకు అందించారు. సుమారు 200 మంది ఒకేరోజు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వలంటీర్ల అభిప్రాయాలు వారి మాటల్లోనే..

చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదు



నాలుగున్నరేళ్లుగా జగనన్న ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలను ప్రజల వద్దకు చేర్చాం. గత నెల పింఛన్లు పంపిణీ చేయకుండా అడ్డుకున్నారు. రాజీనామా చేసిన వారిని తొలి సంతకంతో విధుల్లోకి తీసుకుంటానని జగనన్న ఇచ్చిన హామీ మేరకు ఈ ఉద్యోగాలకు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాం. జగనన్నకు అండగా లేని ఉద్యోగం మాకు వద్దు.

– సుహాసిని, వాలంటీర్

చంద్రబాబు కొత్త డ్రామా



వాలంటీర్లపై ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇప్పుడు తాను అధికారంలోకి వస్తే రూ.10 వేలు ఇస్తానంటున్నారు. వారిని నమ్మే రోజులు ఎప్పుడోపోయాయి. జగనన్న ప్రభుత్వంలో నేను వాలంటీర్ అయిన తర్వాత ఎంతో మందికి కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పించాను. ఆ సంతృప్తి నాకు ఆనందాన్నిచ్చింది.

– గురుప్రసాద్, దేవునికడప వాలంటీర్

జగనన్నను మళ్లీ గెలిపించుకుంటాం



జగనన్న పాలనలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించాం. కొందరు మమ్మల్ని పింఛన్ పంపిణీ చేయకుండా చేశారు. కేటాయించిన వార్డుల్లో తిరగవద్దని చెప్పారు. ప్రజలు మా దృష్టికి తీసుకు వస్తుంటే ఏమీ సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నాం. దివ్యాంగులను ఇబ్బంది పెట్టారు. అందుకే రాజీనామా చేస్తున్నాం.

– హమీదా బేగం, వలంటీర్

మాపై కోపంతో అవ్వాతాతలను ఇబ్బందిపెట్టారు



నాలుగున్నరేళ్లలో ప్రతిపక్షనేత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మమ్మల్ని తిట్టని రోజు లేదు. ఇంట్లో ఆడవాళ్లు ఉన్న సమయంలో తలుపులు కొడుతున్నామని మాపై నిందలు వేశారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని కపట ప్రేమ చూపిస్తూ రూ.10వేలు ఇస్తామంటున్నారు. మాపై కోపంతో అవ్వాతాతలను, ఇబ్బంది పెట్టారు. అందుకే బాధతో రాజీనామా చేస్తున్నా.

– బండారు వంశీ, వాలంటీర్

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం.. జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం



వల్లూరు : ప్రచారంలో పి.రవీంద్రనాథరెడ్డి, అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి



పెండ్లిమర్రి : ఇసుకపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

వల్లూరు : రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని దిగువపల్లె గ్రామ పంచాయతీలోని దిగువపల్లె, డీ కొత్తపల్లె, మైసూరారెడ్డి కాలనీ, పైడికాలువ గ్రామ పంచాయతీ పరిధిలోని గోసులవారిపల్లె గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి శుక్రవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ అధికారంలోకి వస్తే గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయిస్తాయన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, మాజీ సర్పంచ్‌లు హరికేశవరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ కుళాయప్ప, శివారెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రవికుమార్‌రెడ్డి, నాగిరెడ్డి, నాగరాజారెడ్డి, జగదీశ్వరరెడ్డి, నాగేంద్రారెడ్డి, గోసులవారిపల్లె సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, గుర్రంపాటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసే వారికే ఓటేయండి

పెండ్లిమర్రి : అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేసి మేలు చేసేవారికే ఓటు వేయాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి కోరారు. శుక్రవారం ఇసుకపల్లె గ్రామ పంచాయతీలోని ఇసుకపల్లె, కొత్తపేట, హావల్దార్‌పేట, సూరత్‌కాన్‌పల్లె, కొండారెడ్డిపల్లె, శ్రీనువాసపురం గ్రామాలల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మె ల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ బా లయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, సర్పంచ్ గంగాదేవి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డయ్య, మునెయ్య, శ్రీనువాసులురెడ్డి, కేసిరెడ్డి, శివారెడ్డి, చంద్రారెడ్డి, బాలచెన్నారెడ్డి, నాగమల్లయ్య పాల్గొన్నారు.

బలిజలకు అండగా జగనన్న ప్రభుత్వం

- కృష్ణదేవరాయల పాలన కొనసాగింపు
- కాపులకు అత్యధికంగా ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



హాజరైన బలిజ సంఘీయులు

పులివెందుల : బలిజలకు, కాపులకు రాష్ట్ర వ్యాప్తంగా అండగా ఉన్నది జగనన్న ప్రభుత్వమేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో పులివెందుల నియోజకవర్గ బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తొండూరు మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ గొప్పవారి ఆశయాలను ఎవరు ముందుకు తీసుకెళ్తున్నారో గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోనే ఎంతో కీర్తిప్రతిష్టలు తెచ్చుకున్న శ్రీకృష్ణదేవరాయులు ఆయన పరిపాలనలో దేవాలయాల నిర్మాణం, నీటి అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆ పరిపాలన కొనసాగిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాదాపు రూ.100 కోట్లతో ఆలయాల నిర్మాణం, పునఃనిర్మాణం అలాగే ఈ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యమైన గండి దేవాలయానికి రూ.16 కోట్లతో నిధులు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగింది. అలాగే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేనాటికి గండికోట ప్రాజెక్టులో కేవలం 5 నుంచి 6 టీఎంసీల నీరు నిల్వ చేసుకునే పరిస్థితి ఉండేదన్నారు. అయితే జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక కొండాపురం ప్రాంతంలోని 14 గ్రామాలకు రూ.600 కోట్లు ఆర్‌ఎస్‌ఆర్ ప్యాకేజీ చేయించి ఈ ఐదేళ్లలో మూడుసార్లు 27 టీఎంసీల నీటిని నిల్వ చేయడం జరిగిందన్నారు. అలాగే జగనన్న ముఖ్యమంత్రి అయ్యేనాటికి చిత్రావతిలో 3 టీఎంసీల నీరు నిల్వ చేయాలంటే పరిస్థితి గగనంగా ఉండేదన్నారు. అయితే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత చిత్రావతి ప్రాంతంలోని అనంతపురం జిల్లాకు చెందిన 4 గ్రా మాలకు రూ.250 కోట్లు ఆర్‌ఎస్‌ఆర్ ప్యాకేజీ చెల్లించి గడిచిన ఐదేళ్లలో మూడుసార్లు 10 టీఎంసీల చొప్పున నిల్వ చేయడం జరిగిందన్నారు. గడిచిన 16 నెలలుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన పేరుతో ఏ రోజైతే ప్రాజెక్టులను సందర్శించాడో ఆ రోజు నుంచి వర్షాలు కురువలేదన్నారు. ఇంతటి కరువు పరిస్థితులు ఏర్పడినా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందుతున్నాయంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గండికోటలో 27టీఎంసీలు, చిత్రావతిలో 10 టీఎంసీలు, పైడిపాలెంలో 6 టీఎంసీలు నీరు నిల్వ చేయడం వల్ల కరువులో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీరు అందుతుందన్నారు. మహానేత వైఎస్సార్, ప్రస్తుత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు ఎంతో ముందుచూపుగలవారన్నారు. వైఎస్సార్ ఆయన హయాంలో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగులేటర్‌ను 11వేల క్యూసెక్కుల నుంచి 44వేల క్యూసెక్కుల వరకు పెంచడం వల్ల ఈ రోజు రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందన్నారు. అలాగే పులివెందుల వాసి అయిన దివంగత పాళెం దొరస్వామి నాయుడు ఈ ప్రాంత పిల్లలు బాగా చదువుకుని బాగుపడాలని అహోబిలాపురం ప్రాంతంలో స్థలాన్ని దానంగా ఇచ్చి అప్పట్లో అక్కడ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని స్కూళ్ల అభివృద్ధిలో భాగంగా అహోబిలాపురం స్కూల్‌ను రూ.10 కోట్ల నిధు లతో మోడరన్ స్కూల్‌గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

కాపులకు అత్యధికంగా ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్లు

ప్రస్తుతం జరుగబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాపులకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటములు 23 ఎమ్మెల్యే సీట్లు కేటాయించగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జగనన్న 31 ఎమ్మెల్యే సీట్లను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఎంపీ టిక్కెట్లలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కాపులకు 3 సీట్లు కేటాయించగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 5 సీట్లు కేటాయించిందన్నారు. బలిజలు, కాపులు ఈ విషయాలను గుర్తించుకోవాలన్నారు. జనసేన పోటీచేసే 24 సీట్లలో కేవలం 10 మంది మాత్రమే జనసేన పార్టీకి చెందిన వారని, మిగిలిన 14 సీట్లలో టీడీపీ, బీజేపీకి చెందిన వారు పోటీచేస్తున్నారన్నారు.

చంద్రబాబు అపద్ధాలతో మోసపోవద్దు

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మరోసారి అపద్దపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నాడన్నారు. 2014లో చంద్రబాబునాయుడు ఇదే కూటమితో పోటీచేసి అపద్దపు హామీలు ఇచ్చి గెలుపొందడం జరిగిందన్నారు. ఇంటికో ఉద్యోగం, జాబు రావాలంటే బాబు రావాలి, బంగారు రావాలంటే బాబు రావాలి, రైతు, డ్వాక్రా పూర్తి రుణమాఫీ వంటి 600 అపద్దాలతో అధికారంలోకి వచ్చాడన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు.